తెలుగు, హిందీ, సంస్కృత శాఖలు

## ఆంధ్ర లొయోల (స్వయంప్రతిపత్తి) కళాశాల

విజయవాడ- 520 008

జాతీయ సదస్సు

# ఆధునిక తెలుగు సాహిత్యం - సామాజిక స్పృహ

**తేది: 13,14 మార్చి 2024**

విజయవాడలోని మా కళాశాల అనేక జాతీయ అంతర్జాతీయ సదస్సులను నిర్వహించిన విషయం తెలుగు ఆచార్యులకు అధ్యాపకులకు పరిశోధకులకు తెలిసినదే . 1000 ఏళ్ళ తెలుగు సాహిత్యంలోని విభిన్న దృక్పథాల మీద మేము అనేక సదస్సులు నిర్వహించాము. ఆ సంప్రదాయాన్ని అనుసరిస్తూ ఇప్పుడు మరొక జాతీయ సదస్సును నిర్వహించ సంకల్పించాము. మా కళాశాల లో మార్చి 13,14 తేదీలలో జరిగే రెండు రోజుల జాతీయ సదస్సుకు మీ నుండి పరిశోధనా పత్రాలను ఆహ్వానిస్తున్నాము.

పరిశోధన పత్రాల సమర్పణకు కొన్ని అంశాలు:

1. కవిత్వం-సామాజిక స్పృహ
2. నాటకం-సామాజిక స్పృహ
3. నవల-సామాజిక స్పృహ
4. కథ-సామాజిక స్పృహ
5. దళిత వాదం-సామాజిక స్పృహ
6. శతకం-సామాజిక స్పృహ
7. అనువాద రచనలు- సామాజిక స్పృహ
8. ప్రవాసాంధ్ర సాహిత్యం- సామాజిక స్పృహ
9. తెలుగు భాషా పరిరక్షణ - రచయిత కర్తవ్యం

**పరిశోధనా పత్ర సాధారణ నిబంధనలు:**

1. పరిశోధనాపత్రం సాధారణ పాఠ్యం 12 పాయింట్లతో "JIMS" యూనికోడ్ ఫాంటులో టైప్ చేసుకోవాలి.
2. కనీసం ఒక అంగుళం మార్జిన్ ఉండాలి.
3. వాక్యానికి వాక్యానికి మధ్యన కనీసం ఒక వాక్యం విడివి(డబుల్ స్పేస్) ఉండాలి.
4. పేరాగ్రాఫ్ లో మొదటి పదం మార్జిన్ కి ఒక ట్యాబ్ జరిపి మొదలుపెట్టాలి.



5. పూర్తి పత్రాన్ని వర్డ్ (మైక్రోసాఫ్ట్ వర్డ్ - .doc) రూపంలో సమర్పించాలి.
6. మీ పరిశోధన వ్యాసాలలో ఇతర రచనలు ఉన్నా, నాలుగు పుటలకు తక్కువ ఉన్నా, పునరావృతమైన వ్యాసాలను ప్రచురణకు అంగీకరించబడవు.
7. వ్యాసంలో పేర్కొన్న అంశాలకు వారిదే బాధ్యత అని ఉదహరించిన పత్రాన్ని వ్యాసంతో పాటు జత పరచాలి. పూర్తిగా సాఫ్ట్ కాపీ మెయిల్ ద్వారా పంపవలసి ఉంటుంది.
8. వ్యాసాంతంలో పరిశోధనా పుస్తకాలను పొందుపరచాలి.
9. ఈ జాతీయ సదస్సుకు ప్రత్యేక వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసి సమాచారం అందులో తెలియజేయబడుతుంది.
10. ఆర్థిక పరమైన దృష్ట్యా పత్ర సమర్పకులు తమ వసతి సౌకర్యాలను స్వయంగా ఏర్పాటు చేసుకోవాలి.

**నమోదు రుసుము:**

ఆచార్యులు/ అధ్యాపకులు/ ఉపాధ్యాయులకు -రూ. 500/- (సమావేశ కిట్, భోజనం, అల్పాహార సహితం)

పరిశోధక విద్యార్థులకు - రూ. 300/-

G.Pay- 9441441097

మీ పరిశోధనా పత్రాలను యు.జి.సి. కేర్ లిస్ట్ పత్రిక లో ఆన్ లైన్ సంచికలో ప్రచురిస్తున్నాము.

పరిశోధన పత్రాల ప్రచురణకు రుసుము: రూ. 500/- G.pay- 9441441097

వ్యాసాలు మాకు చేరుటకు చివరి తేది 10 మార్చి 2024, alctelugu@gmail.com కు పంపవలసిందిగా మా విన్నపం. అలాగే సదస్సులో పాల్గొనాలని ఆసక్తి కలిగిన వారందరూ https://chat.whatsapp.com/ DJCkLNIzQLOASUrNjwzVPz వాట్సప్ గ్రూప్ లో చేరాలని కోరుతున్నాం.

డా. కలా శేఖర్.
శాఖాధిపతి & సమన్వయకర్త
[illegible]

ఫా. డా. జి. ఎ. పి. కిశోర్ ఎస్. జె
ప్రిన్సిపల్ & సంచాలకులు
ఆంధ్ర లొయోల కళాశాల

*******

Paid to

Layola College Seminar Sir ₹500

9441441097

Banking Name : Kola Sekhar

Transfer Details

Message

D. Kanaka Mahalakshmi, Lecturer in Telugu, SCIM Govt. College (A), Tanuku, for Paper presentation

Transaction ID

T2403101106156271134651

Debited from

XXXXXX5794 ₹500

11:37 am

UTR: 407022780675

Paid to

Layola College Seminar Sir ₹500

9441441097

Banking Name : Kola Sekhar

Transfer Details

Message

D. Kanaka Mahalakshmi,Lecturer in Telugu SCiM Govt. College (A), for Seminar

Transaction ID

T2403101116354411614190

Debited from

XXXXXX5794 ₹500

11:37 am

UTR: 407031927167

# ఆంధ్ర లొయోల (స్వయంప్రతిపత్తి) కళాశాల

విజయవాడ - 520 008, ఆంధ్రప్రదేశ్

## తెలుగు శాఖ

## "తెలుగు సాహిత్యం - సామాజిక స్పృహ"

13,14 మార్చి 2024

## జాతీయ సదస్సు

# ధ్రువ పత్రము

శ్రీ/ శ్రీమతి/ కుమారి/ డా/ ఆచార్య ........దారపురెడ్డి కనకమహాలక్ష్మి........

జాతీయ సదస్సులో పాల్గొని ........"కుప్పుస్వామి శతకం - సమాజానికి దిక్సూచి"........

అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించారు.

కొలా శేఖర్

**డా. కోలా శేఖర్**
సమన్వయకర్త
**తెలుగు శాఖాధిపతి**

**రెవ. ఫా. డా. జి. ఏ. పి. కిశోర్, ఎస్.జె.**
సంచాలకులు
**ప్రిన్సిపల్**

# ఆంధ్ర లొయోల (స్వయంప్రతిపత్తి) కళాశాల

విజయవాడ - 520 008

# అమ్మనుడి ప్రత్యేక సంచిక

## తెలుగుజాతి పత్రిక

Vol 19 - Issue 01- Spl Edition - March 2024, ISSN No. 2582-8738

# తెలుగు సాహిత్యం - సామాజిక స్పృహ

## జాతీయ సదస్సు - 2024

తేది : 13, 14 మార్చి 2024

సంపాదకులు :

ఫా. డా. జి.ఏ.పి. కిశోర్, ఎస్.జె., ప్రిన్సిపల్

డా. కోలా శేఖర్, తెలుగు శాఖాధిపతి

**SOCIAL CONSCIOUSNESS IN TELUGU LITERATURE**

National Seminar-2024

First Edition: March 2024

AMMANUDI Spl. Edition

Vol - 19, Issue 01, ISSN No. 2582-8738

Editors:

FR. DR. G.A.P. KISHORE, S.J., Principal

DR. KOLA SEKHAR, HoD, Department of Oriental Languages

SRI RAHMANUDDIN, Independent Researcher

© Dept. Of Oriental Languages

For Copies:

Dept. Of Oriental Languages

Andhra Loyola College (A)

Vijayawada-08

Designed by:

Rajani Graphics

Note: The editorial team and the college have nothing to do with the views of the authors. These are just their personal opinions. (రచయితల అభిప్రాయాలతో సంపాదక వర్గమునకు మరియు కళాశాలకు ఎటువంటి సంబంధం లేదు. అవి కేవలం వారి వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.)

# తెలుగు సాహిత్యం - సామాజిక స్పృహ

జాతీయ సదస్సు-2024

ప్రత్యేక సంచిక


సంపాదకులు:

**ఫా. డా. జి.ఏ.పి. కిశోర్**, ఎస్.జె., ప్రిన్సిపల్

**డా. కోలా శేఖర్**, అధ్యక్షులు, తెలుగు,సంస్కృతం &హిందీ శాఖలు

**శ్రీ రహ్మానుద్దీన్**, స్వతంత్ర పరిశోధకుడు



ప్రచురణ:

**ప్రాచ్యభాషా పరిషత్, ఆంధ్ర లొయోల (స్వ) కళాశాల**

విజయవాడ. 2024

46. అనువాదాలు - సామాజిక స్పృహ శ్రీమతి గాంఢ్ల విజయకుమారి 182

47. అర్నాద్ సాహిత్యము - సామాజిక స్పృహ డా. పప్పుల వెంకటరమణ 186

48. గయోపాఖ్యానం - మనస్తత్వ విశ్లేషణ తోట శ్రీనివాసరావు 191

49. తెలుగు దళితకవిత్వం విమర్శ డా. రవికుమార్, పొనుగోటి 196

50. దళిత సాక్షరత సమర్థన - సామాజిక స్పృహ డా. ఆర్. సాయికుమార్ 203

51. వేమన శతక పద్యాలు - సామాజిక స్పృహ కే. అమృతజ్యోత్స్న 209

52. ఆధునిక నాటిక సాహిత్యం- సామాజిక స్పృహ డా.యస్.జ్యోత్స్నారాణి 217

53. కుప్పుస్వామి శతకం – సమాజానికి దిక్సూచి దారపు రెడ్డి కనకమహాలక్ష్మి 221

54. "విధ్వంసం" నవల – సామాజికత డా. ఎం. రమాదేవి 225

55. కథాసాహితి ప్రచురిత 'పాతికేళ్ల కథ'(1990-2014): సామాజిక దృక్పథం -తలారి హరీష్ కుమార్ 232

56. డి.కె. చదువుల బాబు కథలు - సామాజికి స్పృహ డా. కె. ధనశ్రీ 236

57. నిర్మల్ జిల్లాలోని శతకాలు సామాజిక స్పృహ టేకులపల్లి నర్సయ్య 239

58. బాల సాహిత్యము - బాలికల జీవన చిత్రణ జి. కళావతి 246

59. డా.ఆయాచితం నటేశ్వరశర్మ గారి నవ్యనీతి శతకం – సామాజికత చిత్రణ -ఎం. వేణుగోపాల్ శర్మ 255

60. "అలిశెట్టి ప్రభాకర్ 'ఎర్రపావురాలు' కవిత సంపుటి- సామాజిక స్పృహ " -సి.వి.ఎల్ నారాయణ 258

61. షాజహానా కథలలో సామజిక జీవన చిత్రణ షేక్ జరీన బేగం 267

62. యిక్కుర్తి నరసింహారావు గారి కలంచిందులు కవిత్వం`సామాజిక స్పృహ -డా|| పి. శ్రీనివాసరావు 272

63. తెలుగు నవలల్లో అసమర్థుని జీవయాత్ర – సామాజిక దృక్పథం డా. హెచ్. కిషన్ 278

64. తెలుగు భాష పరిరక్షణ - తక్షణ కర్తవ్యం విల్లూరి. అప్పల సత్యనారాయణ 285

65. కవికోకిల జాషువా గబ్బిలం - ఎండ్లూరి వారి కొత్త గబ్బిలం సామాజిక స్పృహ - చారిత్రక నేపథ్యం డా|| ముసుగు శ్రీనివాసరావు 290

66. కాళ్ళకూరివారి నాటక త్రయం – సామాజిక సమస్యల చిత్రణ -అరిగెల శ్రీకాంత్ 298

67. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానంతర కథలు - సామాజిక స్పృహ -ఈర్ల కమలాకర్ 302

68. తెలుగు సినిమా పాటలు - సామాజిక దృక్కోణం కొత్త శ్వేత 306

# 53. కుప్పుస్వామి శతకం – సమాజానికి దిక్సూచి

దారపు రెడ్డి కనకమహాలక్ష్మి

యస్. సి. ఐ. యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ( స్వయం ప్రతిపత్తి ),

తణుకు .

చరవాణి నం : 8639251531

మెయిల్ ఐడి: DARAPUREDDYKMLAKSHMI@GMAIL.COM

ఒక కాలంలో సంఘం యొక్క అభివృద్ధికి తోడ్పడినటువంటి నియమములు, తరువాత కాలములో సాంప్రదాయాలుగా స్థిరపడతాయి. ఈ సాంప్రదాయములే కొన్ని దశలలో మూఢాచారములు గానూ, మానవ సహజాభివృద్ధిని అడ్డుకునే దురాచారాలుగానూ రూపుదిద్దుకుంటాయి. ఆ దశలో విప్లవదృక్పథం కలిగిన కవులూ మరియు భిన్న తత్త్వవేత్తలూ ఆ మూఢాచారాలనీ మరియు దురాచారాలనీ రూపుమాపడానికి తమ శైలిలో కృషిచేస్తారు. అటువంటి విప్లవదృక్పథం కలిగి, సాహిత్యం ద్వారా అటువంటి సాంప్రదాయాలను బద్దలుగొట్టడానికి పూనుకొన్న కవియే త్రిపురనేని రామస్వామిచౌదరి. "కవిరాజు"గా ప్రసిద్ధులయిన త్రిపురనేని రామస్వామి గారు మొదలు ఆస్తికుడే అయినా తరువాత నాస్తికుడయ్యారు. ఈయన పేరు చెప్పగానే హేతువాదం మనకు స్ఫురణకు వస్తుంది. జ్ఞానమును ఆర్జించడానికి హేతువు అనేది ముఖ్యం అని చెప్పేదే హేతువాదం. హేతువు ద్వారానే నిజమైనటువంటి జ్ఞానము అనేది లభిస్తుంది అంటుంది ఈ హేతువాదం. ముఖ్యంగా నాటి సంఘంలో వున్నటువంటి అస్పృశ్యత, మూఢాచారాలు, బ్రాహ్మణాధిక్యతను నిరసించి, రచనలు చేశారు. వారి రచనలలో సంస్కరణ భావాలు ప్రస్ఫుటంగా మనకు గోచరిస్తాయి. వారు రచించిన "కుప్పుస్వామి శతకం" అనేక దురాచారాలను, అంధ విశ్వాసాలను తీవ్రంగా నిరసించింది. స్త్రీ విద్య యొక్క ఆవశ్యకతను తెలియజేసింది. సనాతన ఆచారాలను, శ్రాద్ధకర్మ, మోక్షం అనే వాటిని రామస్వామి వారు ఖండిస్తూ కొన్ని జీవిత సత్యాలను ఈ శతకం ద్వారా తెలియజేసారు. వాటిలో కొన్నిటిని గురించి తెలుసుకుందాం.

**జీవిత సత్యాలు :-**

పూలు తెగఁబూసినప్పుడు మూఁగుచుండుఁ
దేనెటీఁగలు పైఁబడి తేనెకొఱకు
స్నేహితులు కొంద జీరీతిఁ జేరుచుందు
రప్పుడప్పుడు కనిపెట్టు కుప్పుసామి.

పువ్వులు ఎక్కువగా విరబూసినప్పుడే తేనెటీగలు వాటిపై తేనె కొరకు మూగినట్లుగా, మన దగ్గర ధనం వున్నప్పుడు స్నేహితులమంటూ చాలా మంది మన చుట్టూ చేరతారనీ, అటువంటి వారి పట్ల మనం జాగ్రత్తగా ఉండాలన్నారు.

పిలువకుండ వచ్చి పెద్దమాటలు చెప్పు
వానినెపుడు నమ్మ వలదు, వలదు
మేలుకలుగబోదు మెఱమెచ్చుల కతండు
తప్పుచెప్పుచుండుఁ గుప్పుసామి.

ఎవరూ పిలవకుండానే వచ్చి మనకి మంచి మాటలు చెప్తున్నారంటే దానిలో వారి స్వార్థం ఉంటుందని, అటువంటి వాళ్లను నమ్మకూడదని అన్నారు.

 UGC Care List-1 Journal, ISSN: 2582-8738

పరుని నీముందు దిట్టెడు వాడు నిన్ను
పొరుని ముందట దిట్టక యుండబోడు
వాని పొందెంత వానికి కోరంగరాదు
సత్యమిది బుద్ధి దాలిచి కుప్పుసామి.

ఇతరులను గురించి నీ దగ్గర చెడుగా చెప్తున్నారు అంటే ఇతను ఖచ్చితంగా నీ గురించి కూడా ఇతరుల దగ్గర చెడుగా చెప్తున్నట్లు. అలాంటి చెప్పుడు మాటలు చెప్పే వాళ్ళకు దూరంగా ఉండాలన్నారు.

పుటము వెట్టినపుడె పుత్తడి యిత్తడి
తెలియంగలదు వేరే తెలియరాదు;
నిలుగడ కొండనప్పుడె చెప్పకే సుగుణంబు
కూడ తెలియంగలదు కుప్పుసామి.

పుటంలో కాలుస్తున్నప్పుడే ఇత్తడి ఏదో, బంగారం ఏదో ఏ విధంగా అయితే తెలుస్తుందో, ఒకరు మంచివారా చెడ్డవారా అన్న విషయం అతనికి కష్టములు వచ్చినప్పుడే తెలుస్తుందని అన్నారు.

ఆదాయమును మించి యొప్పంచు వ్యయమువేయు
నతనికి సుఖంబు లభియించ నవ్వులే కొను
అతనకు గడగండ్ల పాలౌను బ్రతుకు తుదకు
కూడ చేకుండ జోపుము కుప్పుసామి.

మనకు వచ్చిన ఆదాయానికి మించి ఎవరూ ఖర్చు చేయకూడదు అని, అలా చేసినట్లయితే బ్రతుకు చివరికి కష్టాల పాలవుతుంది అని చెప్పారు.

విత్త మన్యాయముగ గూడబెట్టి భయము
చేత దానధర్మంబులు చేయుటేల
అదియు క్రొత్తగానేల? రాళ్ళదుగనేల?
యెప్పుడైన బాధముద్దె? కుప్పుసామి.

అన్యాయంగా సంపాదించినటువంటి ధనాన్ని భయంతో దానధర్మాలు చేయడం గురించి చెప్తూ అదును తొక్క నేల కాలు జారుకోవడం ఎందుకు అని దాని వలన ప్రయోజనం ఏముంటుంది అన్నారు.

మాతృ భాషయందు మాతృదేశమునందు
మమత లేనివాడు మనుజుండగునె?
తోటి మనుజులందు పశుపక్షిజాతికి
గూడ తెలియులేని కుప్పుసామి.

మాతృభాష మీద మాతృదేశం మీద మమత లేని వాడు అసలు మనిషి ఏనా? జంతువులకు, పక్షులకు కూడా వాటి జాతి మీద ఎంతో ప్రేమ ఉంటుందని చెప్పారు.

చిన్ననాటనే చిన్నకు చెప్పకున్న
చెడు అలవాట్లు పోవ్వలేరు; మొక్క

యపుడు వదలిపెట్టి యది చెట్టయిన వంకఁ
గూడఁ దీయుటఁ తలమౌనె? కుప్పుసామి.

చిన్నప్పటినుంచి నీతి నియమాలతో పిల్లలను పెంచాలి కానీ వాళ్లు పెద్దయిన తర్వాత నీతులు చెప్తే ఏమీ ప్రయోజనం ఉండదు అని అన్నారు.

సానఁ బట్టినయపుడె వజ్రముల కాంతి
ప్రజ్వలితమగు నా ప్రకారంబె కష్ట
సమయమందె ప్రకాశించు శౌర్యరాశి
గురుతరంబైన శౌర్యంబు కుప్పుసామి.

మూఢాచారాలు :-

చచ్చిపోయిన వెంటనే జన్మమెత్తు
జీవి కుడువఁ గరమటంచుఁ జెప్పుచుండు
రట్టులైనచోఁ బితృలోక మెట్టువచ్చు ?
గుటిల జన సృష్టి, గాదొక్కొ కుప్పుస్వామి.

చనిపోయిన వెంటనే తిరిగి మరో జన్మ ఎత్తుతారంటారు కదా! మరి అలాంటప్పుడు పితృదేవతలకు పిండాలు పెట్టి, వారు తినడానికి వస్తారంటారు అదెలా సాధ్యం? అని నిలదీసారు.

చచ్చిపోయిన వాని కేసరణిఁజేరం
గలవు పిండములు నివాస జలముకూడ
నావులును భోక్తలును దృప్తులగుట కొఱకుఁ
గూర్చి పెట్టిరిగాకేమి కుప్పుస్వామి.

పిండాలు పెట్టడం వంటివన్నీ బంధుజనం భోజనాలు చేయడానికి, వారు తృప్తిగా తినడానికీ తప్ప మరే పరమార్థమూ, ఉపయోగము లేదన్నారు.

తలలు గొరిగించి కావి బట్టలనుగట్టి
మెడల రుద్రాక్షమాలిక లిడియంత
ముక్తి వచ్చునే నిస్సంగ బుద్ధిలేక
కుమతి మాటలనేమి కుప్పుస్వామి.

తలలు గొఱిగించి, కాషాయ బట్టలు, రుద్రాక్షలు ధరించినంత మాత్రము చేత ముక్తి అనేది వస్తుందా అని విమర్శించాడు.

స్త్రీ వాదం – స్త్రీ విద్య :-

వారకాంతల ఁబడఁదిట్టు వారుగలరు
విటులు క్రవ్వింపకుండిన వేశ్యలెట్లు
చెఱచువారలో పురుషులఁ జెప్పబోరు
కుత్సితులు గారె వీరెల్లఁ గుప్పుస్వామి.

కుష్ఠరోగియైనఁ గుత్సితుండైనను
మగువ తీర్పవలయు మగనికోర్కె

సతికి హక్కులేదె స్వశరీరమును బ్రోచి
కొనగ సుంతయైనఁ కుప్పుస్వామి.

వారకాంతలను పట్టుకొని తిట్టేవారిని పురుషుల ప్రమేయం ఏమీ లేకుండానే వారు ఆవిధంగా ప్రవర్తించటం వీలవుతుందా అని, భర్త కుష్ఠు రోగి అయినా సరే భార్య అతని కోర్కెలను తీర్చాలనడం తప్పని నిరసించారు.

చదువుకొన్న భార్య సహధర్మచారిణి
యగుటకన్న మంత్రి యగుట కోరు
జగతి మంత్రి గొప్ప సహధర్మచారిణి
గొప్పో తెలిసి మెలఁగు కుప్పుస్వామి

చదువు చెప్పకుండ జడురాంధ్రంగా జేసి
స్త్రీలఁ దిట్టిపోయఁ జెల్లుచుండె
దోస మెవరియందు దొరలాడుచుండెనో
చెప్పఁబోవ రెవరు కుప్పుస్వామి.

పై పద్యాలను బట్టి రామస్వామి చౌదరి గారు స్త్రీవాది అని, ఆయన స్త్రీ విద్య యొక్క ప్రాధాన్యతను కూడా గుర్తించారని చెప్పవచ్చు.

**ముగింపు :**

ఈవిధంగా సాహిత్యంలో సంస్కరణ అనేది ఒక విడదీయరాని అంశంగా మారింది విగ్రహారాధన, జ్యోతిష్యం, కులవ్యవస్థ, సమకాలీన మత ధోరణులు, అంటరానితనం వంటి విషయాలను నేటి సమాజంలో మనం ప్రశ్నించటానికి ప్రయత్నిస్తున్నాం. మన ఆలోచనలకు, ప్రశ్నించే తత్వానికి నాంది పలుకుతూ త్రిపురనేని రామస్వామి గారు సమాజంలో మార్పు తేవడానికి కృషి చేసారు. సంఘంలోని అగ్రజాతులు అనేవి భిన్న నీతులు, భిన్న ధర్మాలు, భిన్న ఆదర్శాలను సృష్టించి మిగిలిన జాతుల వారిపై పెత్తనం చేస్తూ ఉన్నపుడు, త్రిపురనేని వారు ఈ అగ్రజాతులు యొక్క నిరంకుశత్వానికి ఎదురుతిరిగి, తన కలం ద్వారా తిరుగుబాటు బావుటా ఎగురవేశారు. ఆయన తన మార్గంలో శతక ప్రక్రియను ఉపయోగించి కుప్పుస్వామి శతకం అనే ఆయుధాన్ని సంఘ సంస్కరణ దిశగా ప్రయోగించి, సంఘంలోని అనేక దురాచారాలను, మూఢాచారాలను నిర్మూలించటానికి కృషిచేసి,హేతువాద దృక్పథానికి మూలవిరాట్టుగా నిలిచారు.

**ఆధార గ్రంథములు :-**

కుప్పుస్వామి శతకం – త్రిపుర నేని రామస్వామి చౌదరి

*******